క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా రవణమ్మ


సన్నపురెడ్డి రమణమ్మ

మద్దిపాడు:మండల పరిధిలోని నేలటూరివారిపాలెం, గురవారెడ్డిపాలెం జంట గ్రామాలకు చెందిన సన్నపురెడ్డి రమణమ్మను వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎంపిక చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులందాయి. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి మేరుగు నాగార్జునకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

మిత్రుడికి చేదోడుగా నిలిచిన స్నేహితులు


శ్రీనివాసరావుకు ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

సంతనూతలపాడు: 1992-93 టీటీసీ బ్యాచ్ మిత్రుడు బుచ్చిరాజు శ్రీనివాసరావు డయాలసిస్‌తో బాధపడుతున్నాడనే విషయం తెలుసుకుని అతని స్నేహితులు ఆర్థికసాయం అందించి ఆదుకున్నారు. మైనంపాడు డైట్ కాలేజీలో ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న స్నేహితులు పి.మురళీకృష్ణ, ఎండ్లూరి శ్రీను, ఎం.రవిచంద్ర, వి.వెంకటేశ్వరరెడ్డి, ఎల్.పి.రోజ్‌లీనా ఆదివారం శ్రీకాకుళం నుంచి వచ్చి మైనంపాడులో శ్రీనివాసరావును పరామర్శించి రూ.65,000 ఆర్థికసాయం అందజేశారు. వారికి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నిక

కంభం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కంభం తాలూకా అధ్యక్షుడిగా ముక్కు ప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక పెన్షనర్స్ భవనంలో ఆదివారం ఏపీజీఈఏ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కె.పాండురంగారెడ్డి వ్యవహరించారు. అధ్యక్షుడిగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి ముక్కు ప్రసాదరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఆర్‌డీ ప్రకాష్, సెక్రటరీగా రంగస్వామి, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శివనాగప్రసాద్, ట్రెజరర్‌గా వెంకటరంగయ్య, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ఉద్యోగులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర


ప్రత్యేక వాహనంపై 12 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం


ర్యాలీలో ఛతపతి శివాజీ విగ్రహం..


హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న వీహెచ్‌పీ సభ్యులు

ఒంగోలు మెట్రో: హనుమాన్ శోభాయాత్రతో ఒంగోలు నగరంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. జైశ్రీరామ్ నినాదాలు పుర వీధుల్లో ప్రతిధ్వనించాయి. విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నగర ప్రధాన వీధుల్లో హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. స్థానిక సంతపేట వీరాంజనేయస్వామి దేవస్థానం వద్ద శ్రీరామదూత ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజల అనంతరం సభ్యులు మేళతాళాల నడుమ కాషాయ పతాకాలు చేతబూని శోభాయాత్రలో పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై 12 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఉంచారు. ర్యాలీ నెల్లూరు బస్టాండ్, ట్రంకురోడ్డు, కర్నూల్ రోడ్డు ఫ్లై ఓవర్ మీదుగా సీవీఎస్ రీడింగ్ రూం, శివాలయం వరకు సాగింది. ర్యాలీలో మహిళల కోలాటం, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భజరంగ్‌దళ్ కన్వీనర్ మతంపల్లి దుర్గేష్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చుండూరి పుట్టినరోజు వేడుకలు


పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చుండూరి రవిబాబు


చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న చుండూరి రవిబాబు, పక్కన కఠారి, యలమందారెడ్డి

ఒంగోలు టౌన్: వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షుడు కఠారి శంకర్‌రావు ఆధ్వర్యంలో వివిధ విభాగాల నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో చుండూరి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడం కోసం మరింత అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణా రెడ్డి, నగర కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఇమ్రాన్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శ్రీనివాసరావు, లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, చేనేత విభాగం అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, నియోజకవర్గ వలంటీర్ విభాగం అధ్యక్షుడు ఎస్.జనార్దన్ రెడ్డి, క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడు కిరీటి, కార్పొరేటర్లు వెన్నపూస వెంకటరెడ్డి, ప్రవీణ్, హెచ్ఎంపాడు ఎంపీపీ శ్యామలా రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి భూమిరెడ్డి రవణమ్మ, నియోజకవర్గ మహిళా విభాగం ఇన్‌చార్జి బడుగు ఇందిర, జిల్లా పార్టీ కార్యదర్శి సయ్యద్ అఫ్సర్, నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలు వడ్లమూడి వాణి, మహిళా నాయకురాలు బత్తుల ప్రమీల, హైమవతి, మాధవి, ప్రసన్న, రాష్ట్ర వలంటీర్ వింగ్ కార్యదర్శి గోనెల మేరీకుమారి, తాతా నరసింహారావు గౌడ్, ఆనం శ్రీనివాసరెడ్డి, మీరావలి, కాకుమాను సునీల్, నెరుసుల రాము తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరిల్లులో అన్నదానం

ఒంగోలు టౌన్: వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బొమ్మరిల్లు ఆశ్రమంలో అన్నదానంతోపాటు చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పార్టీ వాణిజ్య విభాగం నగర అధ్యక్షుడు ఆసోది యలమందారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆశ్రమంలోని పిల్లల మధ్య చుండూరి రవిబాబు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు కఠారి శంకర్, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.సాయిరెడ్డి, ఎ.శ్రీరాం, ఎస్.జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేరుగు, బూచేపల్లికి సత్కారం


బూచేపల్లి వెంకాయమ్మ, మేరుగు నాగార్జునను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చీమకుర్తి: వైఎస్సార్ సీపీలో నూతనంగా పదవులు పొందిన నాయకులు ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జునను కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. చీమకుర్తిలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో సన్మానించగా, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు సూడిదేల వెంగారెడ్డి, ఆర్‌టీఐ వింగ్ అధ్యక్షుడు బొంతా సంతోష్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండి రోశయ్య పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పార్టీలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడిని పరామర్శించిన మేరుగు


వైఎస్సార్ సీపీ నాయకుడిని పరామర్శిస్తున్న మేరుగు నాగార్జున

చీమకుర్తి రూరల్: మండలంలోని కాండూరివారి అగ్రహారం గ్రామంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గొరబోయిన ఏడుకొండలును పార్టీ సంతనూతలపాడు ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం పరామర్శించారు. ఇటీవల గుంటూరులో ఏడుకొండలు శస్త్ర చికిత్స చేయించుకోగా, ఆదివారం గ్రామంలోని అతని ఇంటికి వెళ్లిన మేరుగు నాగార్జున యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు యన్నం శేషురెడ్డి, చీదర్ల శేషు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ తల్లి కొలుపుల్లో

మాజీ మంత్రి మేరుగు పూజలు


పోలేరమ్మకు పూజలు చేస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు

మద్దిపాడు: మండలంలోని తెల్లపాడు గ్రామంలో పోలేరమ్మ తల్లి కొలుపులకు ఆదివారం మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున హాజరై పూజలు నిర్వహించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు వాకా కోటిరెడ్డి, మహిళా విభాగం సంతనూతలపాడు నియోజకవర్గ అధ్యక్షురాలు నారా విజయలక్ష్మి, దొడ్డవరం ఎంపీటీసీ మేరుగు పద్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాదెండ్ల మహేష్, నాయకులు కంకణాల సురేష్, రామాంజనేయులు, ప్రచార విభాగం మండల అధ్యక్షుడు గద్దె జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మేరుగును కలిసిన యువజన విభాగం అధ్యక్షుడు


అన్వేష్‌ను అభినందిస్తున్న మేరుగు నాగార్జున

మద్దిపాడు: వైఎస్సార్ సీపీ యువజన విభాగం సంతనూతలపాడు నియోజకవర్గ అధ్యక్షునిగా ఎంపికైన పల్లపాటి అన్వేష్ ఆదివారం ఉదయం పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి, పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు. ఈ సందర్భంగా అన్వేష్‌ను మేరుగు అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాదెండ్ల మహేష్, బొమ్మల రామాంజనేయులు, దుడ్డు వినోద్, గళ్ల భాను, గద్దె జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు తరలిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

కొత్తపట్నం: ఒంగోలులో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి కొత్తపట్నం మండల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు లంకపోతు అంజిరెడ్డి ఆధ్వర్యంలో 15 గ్రామ పంచాయతీల్లో కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా ముందుకుసాగారు. అల్లూరు, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, గమళ్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.


కొత్తపట్నం నుంచి ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలు


కలెక్టరేట్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నాయకులకు కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి


బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

కదంతొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం ఇక్కడి ఐటీఏ కన్వెన్షన్ హాల్లో విజయవంతంగా సాగింది. కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య కలెక్టరేట్ ఎదుట వైఎస్సార్ విగ్రహానికి పార్టీ ముఖ్య నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. - సాక్షి, ఒంగోలు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, పూర్వ విద్యార్థులు

సంతనూతలపాడు: వారంతా పాతికేళ్ల క్రితం కలిసి పదో తరగతి చదువుకున్న మిత్రులు. ఆ తర్వాత ఉన్నత విద్య, ఉద్యోగాలతో బిజీ అయిపోయారు. సరిగ్గా 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఆదివారం కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సంతనూతలపాడు మండల కేంద్రంలోని ఎస్ఎస్కేసీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001లో పదో తరగతి పూర్తి చేసుకున్న బ్యాచ్ విద్యార్థులు సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎక్కడెక్కడో దేశవిదేశాలలో ఉంటున్న పాతమిత్రులంతా తరలివచ్చారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన మిత్రులందరితో సరదాగా రోజంతా గడిపారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన అప్పటి గురువులు బసవయ్య, కోటిలింగం, పోలయ్య, ఓబుల్‌రెడ్డి, నరసింహారెడ్డి, కొండయ్య, నాగేశ్వరరావు, ప్రసాదరావు, బంగారు కొండలును సన్మానించుకున్నారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తలుగా టి.శ్రీలత, డి.ప్రకాశం, ఎం.కృష్ణ, డి.నరసింహారావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.రమణయ్య, బి.నాగార్జున, ఎస్.సాలుబాబు, జి.భాను, పి.రమేష్, కె.సుధాకర్, విద్యాసాగర్, తదితరులు వ్యవహరించారు.

పోరాటలతోనే హక్కుల సాధన

గిద్దలూరు రూరల్: పోరాటల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన పేర్కొన్నారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఆశావర్కర్ల యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, రిటైరైన ఆశా వర్కర్లకు పెన్షన్ ఇవ్వాలని, ఆశా వర్కర్ల పోస్టులను రాజకీయాలకు సంబంధం లేకుండా భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 7, 8వ తేదీల్లో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూర్జాహాన్, రమాదేవి, అంజలి, రాజమణి పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా జగనన్న

- 28న వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పొదిలి రాక
- రైతులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పొదిలికి తరలిరావాలి
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం/తర్లుపాడు: పొగాకు రైతుల కష్టాలు తెలుసుకునేందుకు ఈనెల 28న వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి పట్టణానికి రానున్నారని, కార్యక్రమానికి రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మార్కాపురం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విడివిడిగా మార్కాపురం, తర్లుపాడు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తొలి ఏడాది పొగాకుకు మద్దతు ధర కల్పించేందుకు మార్క్‌ఫెడ్‌ను రంగలోకి దింపారని, ఏడాదికి రూ.3 వేల కోట్లకు పైగా ధరల స్థిరీకరణ నిధి కేటాయించడంతో రైతులు లాభపడ్డారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నీ అమలు చేశామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేశామని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో రైతులతోపాటు అన్ని వర్గాలను ఇబ్బంది పెట్టడం శోచనీయమన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవరూ నిరుత్సాహ పడవద్దని భరోసా ఇచ్చారు. 28న పొదిలిలో వైఎస్ జగన్ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యుడు వెన్నా హనుమారెడ్డి, మార్కాపురం, తర్లుపాడు ఎంపీపీలు లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మార్కాపురం జెడ్పీటీసీ సభ్యుడు నారు బాపన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, పోరెడ్డి చెంచిరెడ్డి, తర్లుపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.